27 AUG 2020 ENADU

## గోదావరిలో ముగ్గురి గల్లంతు

**యానాం:** అనారోగ్య కారణాలతో ఇద్దరు, మద్యం మత్తులో మరో వ్యక్తి గోదావరి దూకిన ఘటనలు యానాంలో చోటుచేసుకు న్నాయి. సీఐ గూటం శివగణేష్ వివరాల మేరకు అమలాపురంలోని ఏఎంజీ కాలనీకి చెందిన పెదపూడి రమేష్ తన స్నేహితు లతో యానాంలో మంగళవారం మధ్యాహ్నం మద్యం తాగాడు. మద్యం మత్తులో మూడు గంటల తర్వాత గోదావరిలో దిగి కొట్టుకుపో యాడు. యానాంకు చెందిన వ్యాపారి ఉద్దిశ వెంకటేశ్వరరావు మంగళవారం రాత్రి స్థానిక బాలయోగి వారధి మీదనుంచి గోదావరిలో దూకి గల్లంతయ్యాడు. మరో ఘటనలో యానాం దివ్యాంగుల సంక్షేమసంఘం అధ్య క్షుడు, ఉమా ఎడ్యుకేషనల్ టెక్నికల్ సొసైటీ సలహాదారుడు వెంకటరామకృష్ణా రావు(72) బుధవారం రక్త పరీక్ష చేయిం చుకుంటానని ఇంట్లో నుంచి వెళ్లి గోదావ రిలో దూకి గల్లంతయ్యాడు. వీరిద్దరూ అనా రోగ్య కారణాలతో ఆత్మహత్యకు యత్నించినట్లు తెలుస్తోంది.

## అదనపు కట్నం కోసం వేధింపులపై కేసు

యానాం: అదనపు కట్నం కోసం వేధిస్తున్న కుటుంబ సభ్యులపై కేసు నమోదుచేసినట్లు యానాం ఎస్సై సుబ్బరాజు తెలిపారు. ఆయన వివరాల మేరకు స్థానిక అగ్రహారం ప్రాంతానికిచెందిన కర్రి వెంకటరమణ కుమార్తె మౌనికతో స్థానికుడు పొన్నాడ తిలక్‌తేజతో 2018తో వివాహమైంది. అప్పటి నుంచి భర్త, అత్త, పెదమామ, ఇతర కుటుంబ సభ్యులు అదనపు కట్నం కోసం వేధిస్తున్నారని ఆమె పోలీసులకు ఫిర్యాదు చేయగా, బుధవారం కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

**పోక్సో కేసు నమోదు...** యానాంలోని ఓ గ్రామానికి చెందిన మైనరు బాలి కను మభ్యపెట్టి లైంగిక వేధింపులకు గురిచేసిన కాకినాడ కొండబాబు కాలనీకి చెందిన ఓలేటి విష్ణుపై పోక్సో కేసు నమోదుచేసినట్లు ఎస్సై తెలిపారు.

## సంక్షిప్తంగా...

**యానాం:** పోలీసుల ఉదాసీన వైఖరివల్లే పుదుచ్చేరి వ్యాప్తంగా కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య విపరీతంగా పెరిగిపోతోందని లెఫ్టినెంట్ గవర్నర్ కిరణ్‌బేడీ బుధవారం పేర్కొన్నారు. ప్రజలు తమ బాధ్యతలను గుర్తించనపుడు, నిబంధనలు పాటిం చనపుడు పోలీసులు వారిలో క్రమశిక్షణ తీసుకురావాలన్నారు.

**యానాం:** యానాంలో 13 పాజిటివ్ కేసులు నమోదయ్యాయని, ఇద్దరు కరోనాతో మరణించి నట్లు పరిపాలనాధికారి శివరాజ్‌మీనా తెలిపారు.

**యానాం:** నదీ పరివాహకప్రాంతం ఫ్రాన్సుతి ప్పలో వరదనీరు ఇళ్ల చుట్టూ చేరడంతో ఎటూ కదలలేని పరిస్థితిలో చిక్కుకున్న వరద బాధితు లకు యానాం వృద్ధాశ్రమ బుధవారం అల్పా హారం, భోజన వసతి కల్పించారు.



సీఎంలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడుతున్న సోనియా గాంధీ



యానాంలోని ఫెర్రీరోడ్‌ను శుభ్రం చేస్తున్న సిబ్బంది

27 AUG 2020 ANDHRA JYOTHI

# యానాంలో తగ్గిన వరద



రాజీవ్‌గాంధీ బీచ్ ఒడ్డున పేరుకుపోయిన బురద, ఫెర్రీరోడ్డులో చెత్తాచెదారాన్ని తొలగిస్తున్న దృశ్యం

యానాం, ఆగస్టు 26: యానాంలో గోదావరి వరద ప్రవాహం తగ్గుముఖం పట్టింది. దీంతో పది రోజులుగా నీటిలోనే కాలం గడుపుతున్న కుటుం బాలకు కాస్త ఊరట లభించింది. వరద ప్రభావిత ప్రాంతాల్లో బురద పేరుకుపోయింది. రాజీవ్‌గాంధీ బీచ్‌రోడ్డంతా పేరుకుపోయిన చెత్తాచెదారంతో నిండిపోయింది. జీఎంసీ బాలయోగినగర్, అయ్య న్ననగర్, ఫ్రాన్స్‌తిప్ప, ఓల్డ్‌రాజీవ్‌నగర్, గురుకృష్ణ పురం, కోన వెంకటరత్ననగర్, ఫెర్రీరోడ్డు ప్రాంతాల్లోని ప్రజలు వరద ప్రభావం వల్ల ఇంకా ఇబ్బందులు పడుతున్నారు. వరద తగ్గిన ప్రాంతాల్లో ఎక్కడికక్కడ బురద, చెత్తా చెదారం పేరుకుపోవడంతో దుర్వాసన వస్తోంది. దీంతో మున్సిపాలిటీ, వృద్ధాశ్రమ సిబ్బంది తొలగింపు చర్యలు చేపట్టారు. యానాం అగ్నిమాపక సిబ్బంది ఫెర్రీరోడ్డును నీటితో శుభ్రపరుస్తున్నారు.

27 AUG 2020
27 AUG 2020 SAKSHI

# గోదావరిలో దూకి ముగ్గురి గల్లంతు

యానాం: గౌతమీ గోదావరిలోకి దూకి గల్లంతైన ముగ్గురు వ్యక్తుల ఆచూకీ కోసం గాలింపు చర్యలు ముమ్మరంగా సాగుతున్నాయి. యానాం–ఎదుర్లంక బాలయోగి వారధిపై వేర్వేరుగా జరిగిన ఈ ఘటనలకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. యానాంలోని తోటవారి వీధికి చెందిన ఉద్దీశ వెంకటేశ్వరరావు(59) కరోనా లక్షణాలు ఉండటంతో ఆందోళన చెంది మంగళవారం అర్ధరాత్రి బాలయోగి వారధి పైనుంచి దూకి గల్లంతయ్యాడు. అతడు ఈ నెల 23న కరోనా పరీక్ష చేయించుకున్నాడని, ఇంకా రిపోర్టు రాలేదని అతడి కుటుంబ సభ్యులు తెలిపారు. మరో ఘటనలో అమలాపురానికి చెందిన పెదపూడి రమేష్(28) మంగళవారం అర్ధరాత్రి బాలయోగి వారధి పైనుంచి దూకి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు.

యానాంలోని చైల్డ్‌లైన్ ప్రతినిధి, ఉమా ఎడ్యుకేషనల్ అండ్ టెక్నికల్ సొసైటీ అడ్వైజర్, కాపు ఉద్యోగుల సంఘం గౌరవాధ్యక్షుడు నున్న వెంకటేశ్వరరావు బుధవారం ఉదయం బాలయోగి వారధి పైనుంచి దూకి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. బైక్‌పై వెళ్లిన ఆయన వంతెనపై వాహనాన్ని ఉంచి గోదావరిలో దూకడాన్ని గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. వివిధ శాఖల్లో ఉన్నత స్థానాల్లో పనిచేసిన ఆయన సోషల్ వెల్ఫేర్ అధికారిగా రిటైర్ అయ్యారు. ఈ మూడు ఘటనలపై పోలీసులు కేసు నమోదు చేశారు.



గోదావరిలో దూకి గల్లంతైన నున్న వెంకటేశ్వరరావు(ఫైల్)

బాలయోగి వారధి పైనుంచి తరచూ ఆత్మహత్యలకు పాల్పడుతుండటంతో సూసైడ్ స్పాట్‌గా మారిందని స్థానికులు వ్యాఖ్యానిస్తున్నారు. ఈ ప్రాంతంలో సీసీ కెమేరాల ఏర్పాటుతో పాటు పోలీసు నిఘా ఉంచాలని కోరుతున్నారు.

PRAJA SAKTHI
27 AUG 2020

## ఆలయ నిర్మాణ పనుల్లో వివాదం

**యానాం :** యానాం భూ సమేత మీసాల వెంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణం విషయంలో అధికార, ప్రతిపక్ష పార్టీల నాయకుల మధ్య బుధవారం వాగ్వివాదం చోటు చేసుకుంది. రెండు గ్రూపుల మధ్య ఉద్రిక్త వాతావరణం ఏర్పడడంతో పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకున్నారు. రెండు గ్రూపుల నాయకులనూ సంఘటనా స్థలం నుంచి పంపించి వేశారు. అనంతరం నిర్మాణ పనులను నిలిపివేశారు. ప్రస్తుతం ఉన్న ఆలయ కమిటీ కాలపరిమితి గత మార్చి నెలలో ముగిసిందని, ఆ కమిటీ ఆధ్వర్యంలో ఆలయ నిర్మాణం ఎలా చేపడతారని ప్రతిపక్ష నాయకులు ప్రశ్నిస్తున్నారు.

... **యానాంలో** వరద ఉధతి తగ్గినప్పటికి రాబోయే రెండు రోజుల్లో వర్షాలు కురిసే అవకాశం ఉన్నందు వరద పెరుగుతుందని అధికారులు తెలిపారు.

ముంపు ప్రాంతాల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు.